“మీలో ఎవరికీ భయం లేదా – ఒకవేళ అతడు (నమాజులో) ఇమాం కంటే ముందు తల పైకి ఎత్తితే అల్లాహ్ అతడి తలను గాడిద తలగా చేస్తాడని లేక అతడి ఆకృతిని గాడిద మాదిరిగా చేస్తాడని?”

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరికీ భయం లేదా – ఒకవేళ అతడు (నమాజులో) ఇమాం కంటే ముందు తల పైకి ఎత్తితే అల్లాహ్ అతడి తలను గాడిద తలగా చేస్తాడని లేక అతడి ఆకృతిని గాడిద మాదిరిగా చేస్తాడని?”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తీవ్రమైన హెచ్చరికను గురించి ఈ విధంగా విశదీకరిస్తున్నారు: ఎవరైతే (నమాజులో) తన ఇమాము కంటే ముందు తల పైకి ఎత్తుతాడో అల్లాహ్ అతడి తలను గాడిద తలగా మారుస్తాడు, లేక అతడి రూపాన్ని గాడిదకు మాదిరిగా మారుస్తాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/3086